బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : వీహెచ్



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, నాయకులు

నల్లకుంట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల గణేశ్ మండపం నిర్మాణంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన రాంచరణ్ తేజ్ యాదవ్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎంపీ వి.హనుమంతరావు పేర్కొన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని వీహెచ్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి వీహెచ్ 20 వేల ఆర్థికసహాయం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, మాజీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పుల్లా నారాయణస్వామి, నాయకులు గడ్డం శ్రీధర్‌గౌడ్, కోటం అనిల్‌కుమార్, ఏడెల్లి శ్యామ్‌రావు, గడ్డం శశిధర్‌గౌడ్, సునీల్ గౌడ్, సందీప్‌గౌడ్, కోటం రవి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో గుప్పుమంటున్న గంజాయి?

చిక్కడపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ గాంధీనగర్ కెనరాబ్యాంక్ సమీపంలో ఉన్న ఫుట్‌పాత్‌లపై రాత్రిపూట యువతీయువకులు గంజాయి తాగుతున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి అయ్యిందంటే చాలు యువతీయువకులు తమ అపార్ట్‌మెంట్‌లముందున్న ఫుట్‌పాత్‌లపైకి చేరి గంజాయి తాగుతున్నారని వివరించారు. అదేవిధంగా మరికొందరు మద్యం తాగి, బాటిల్‌లు అక్కడే పడేసి పోతున్నారని, ఉదయం లేవగానే ఖాళీ మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయని పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు. సమీపంలో ఉన్న కిరాణాషాప్‌లు, రాత్రివేళ పిండి రుబ్బడానికి వచ్చి పిండి రుబ్బుతున్న టిఫిన్ సెంటర్‌లు కేంద్రంగా గంజాయి అమ్మకాలు సాగుతున్నట్లు తమకు అనుమానంగా ఉందని వారు చెప్పారు. తాము ఎప్పుడైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు వచ్చేలోనేగా ఒక్కరు కూడా లేకుండా పారిపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు చర్యలు తీసుకుని తమకు ఈ బాధ నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

30న సంగయ్యకు 'కిన్నెర- ఆరుద్ర' ప్రదానం

చిక్కడపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అభ్యుదయ కవి, పరిశోధకుడు డా.ఆరుద్ర శతజయంతి మహోత్సవం ముగింపు సందర్భంగా కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఈనెల 30న త్యాగరాయగానసభలో పద్యకవి, పరిశోధకుడు డా.లగడపాటి సంగయ్యకు కిన్నెర- ఆరుద్ర పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నామని కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తెలిపారు. ఏపీ హైపవర్ కమిటీ చైర్మన్, పూర్వ న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీ.రమణాచారి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

భారతరత్న సుబ్బలక్ష్మికి నివాళి

చిక్కడపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): దక్షిణభారత శాస్త్రీయ కర్ణాటక సంగీతాన్ని ఉన్నతస్థాయిలో నిలిపిన ప్రముఖులలో అగ్రగణ్యులు ఎంఎస్ సుబ్బలక్ష్మి అని పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో ఎంఎస్ సుబ్బలక్ష్మి యాదిలో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, సాహితీకిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, కళా పోషకుడు వెంకటరావు, గానసభ సంయుక్త కార్యదర్శి చక్రపాణి పాల్గొన్నారు.

నారాయణగూడలో జీహెచ్‌ఎంసీ స్పెషల్ డ్రైవ్

రాంనగర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ చేపట్టిన మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతిదివాకర్, ఏఎంవోహెచ్ డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ, బర్కత్‌పుర, నారాయణగూడ ప్రాంతాలలో చెత్త, మట్టికుప్పలను తొలగించారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రధానకాలనీ, బస్తీలలో చెత్త, మట్టికుప్పలను తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

దోమల పట్ల జాగ్రత్తగా ఉండాలి : కార్పొరేటర్

అంబర్‌పేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): దోమల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. దోమల నుంచి వచ్చే వ్యాధుల పట్ల జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యూపటేల్‌నగర్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రతి శుక్రవారం దోమల నివారణపై ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తమ ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా చూసుకోవాలన్నారు. నీరు నిలువ ఉంటే దోమలు పెరిగి మలేరియా, డెంగీ వ్యాధులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతిదివాకర్, ఏఎంవోహెచ్ డాక్టర్ హేమలత, స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లవంగు అంజనేయులు, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా తిరునక్షత్ర ఉత్సవం

అంబర్‌పేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట డీడీ కాలనీలోని లక్ష్మీనృసింహస్వామి అహోబిలమఠంలో అయిదు రోజుల పాటు జరిగే తిరునక్షత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డోలైసహస్రనామ పారాయణం, అర్చన, మహానివేదన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలను 26 వరకు నిర్వహిస్తామని మఠం మేనేజర్ శ్రీనివాసన్ తెలిపారు.

రైలులో బంగారు ఆభరణాలు, లక్ష నగదు తస్కరణ

బర్కత్‌పుర, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికుడి సూట్‌కేసులోని 578 గ్రాముల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని అమీర్‌పేటకు చెందిన వెంకటేశ్వర్‌రావు ఈనెల 6న కుటుంబ సభ్యులతో కలిసి మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడ నుంచి కుమార్తె వివాహానికి బెంగళూరుకు వెళ్లారు. ఎల్లంకలో రైలు దిగిన తర్వాత నివాసానికి వెళ్లి చూసేసరికి సూట్‌కేసులో ఉన్న 578 గ్రాముల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు కనిపించలేదు. దీంతో వెంకటేశ్వరరావు శుక్రవారం నగరానికి వచ్చి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం యశ్వంత్‌పుర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రయాణికుడి బ్యాగులో నగదు చోరీ

బర్కత్‌పుర, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికుడి బ్యాగులో నగదును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... నేరెడ్‌మెట్‌కు చెందిన సాయికిరణ్ అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో నగరానికి వస్తున్నాడు. నిజామాబాద్ వద్ద ఆయన బ్యాగును దొంగలు తస్కరించారు. దానిలో ఒక రిస్ట్‌వాచ్, ఎయిర్‌ఫోన్, రూ.27 వేల నగదు, 50 అమెరికన్ డాలర్లు ఉన్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయికిరణ్ కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... ఉందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం అర్ధరాత్రి 35 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



సదుపాయాలు కల్పించాలని అగ్నిమాపక శాఖ అధికారి చాణక్యకు వినతిపత్రం సమర్పిస్తున్న గణేశ్ ఉత్సవ సమితి నాయకులు



జలమండలి జీఎం శ్రీధర్‌కి వినతిపత్రం సమర్పిస్తున్న అంబర్‌పేట నియోజకవర్గం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ రమేష్ తదితరులు



కార్యాలయాన్ని ప్రారంభించిన ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శశిధర్, నియోజకవర్గం కన్వీనర్ మద్దూరి శివాజీ

గణేశ్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

- లేకుంటే కఠిన చర్యలు
- డీజేలకు అనుమతి లేదు
- ఒకవేళ కనిపిస్తే సీజ్.. కేసులు
- గాంధీనగర్ ఏసీపీ యాదగిరి

కవాడిగూడ , ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకునేందుకు గణేశ్‌మండప నిర్వాహకులు సహకరించాలని గాంధీనగర్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎ.యాదగిరి సూచించారు. అనుమతులు లేకండా నిబంధనలు పాటించకుండా గణేశ్ మండపాలు ఏర్పాటుచేస్తే వారిపై కఠినచర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. శుక్రవారం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లోయర్ ట్యాంక్‌బండ్ బండమైసమ్మ నగర్ కమ్యూనిటీ హాలులో దోమలగూడ సీఐ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గణేశ్ మండప నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ యాదగిరి మాట్లాడుతూ గణేశ్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే సమయంలో స్థానికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలని అన్నారు. గణేశ్ మండపం ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో ఏమైనా కేబుల్‌వైర్లు, చెట్లకొమ్మలు అడ్డు తగిలినా తమ దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యలను ఆయా శాఖాల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేశాక, 11 రోజుల్లో నిమజ్జనం ఉంటుందన్నారు. నిమజ్జన ఊరేగింపులో అనుమతి లేని డీజే సౌండ్ సిస్టమ్‌కు ఎవరైనా ఆర్డర్‌లు ఇస్తే వారు నష్టపోతారని హెచ్చరించారు. వినాయక మండపం సమీపంలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, వస్తువులు కనిపించినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి సవంత్సరం లాగానే చిన్న వినాయకులను నిమజనం చేయడానికి ఎన్‌టీఆర్ స్టేడియంలో నీటి కొలనులు ఏర్పాటు చేస్తున్నారని, భక్తులు మండప నిర్వాహకులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు మండప నిర్వాహకులు, భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దోమలగూడ సీఐ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, అడ్మిన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కె.విజయ, పోలీసుసిబ్బంది, గణేశ్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ యాదగిరి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి

మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

చిక్కడపల్లి: ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తెలుగురాజ్యం ఫౌండేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గోపరాజు రవి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చిక్కడపల్లిలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ప్రారంభమయ్యే వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాల్లో పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. వేల రూపాయలు ఖర్చుచేసి, కాలుష్యాన్ని కొనితెచ్చుకోవడం ఎందుకు అని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి మట్టివిగ్రహాలను పూజించాలని గోపరాజు రవి ప్రజలను కోరారు.

ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

ముషీరాబాద్/రాంనగర్: త్వరలో జరగనున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను నగరమంతటా వైభవంగా నిర్వహించాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవసమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని కేర్ ఆస్పత్రి సమీపంలో ఉత్సవసమితి కన్వీనర్ మద్దూరి శివాజీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కార్యాలయాన్ని శశిధర్ ప్రారంభించారు. అనంతరం అతిథులను ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మద్దూరి శివాజీ సన్మానించారు. కార్యక్రమంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవసమితి కార్యదర్శి ఆలే భాస్కర్, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం జాయింట్‌కన్వీనర్ వినయ్ కుమార్, ఉత్సవ కమిటీ నాయకులు వినయ్, బుర్రరాజ్‌కుమార్, శక్తి సింగ్, పరిమళ్‌కుమార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సదుపాయాలు కల్పించాలి

రాంనగర్: అంబర్‌పేట నియోజకవర్గంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నియోజకవర్గం కన్వీనర్ అచ్చిని రమేష్ శుక్రవారం నారాయణగూడ జలమండలి జీఎం శ్రీధర్, విద్యుత్ డీఈ కమల్‌కుమార్, ఏడీఈ విష్ణువర్ధన్, కాచిగూడ లా అండ్ ఆర్డర్ ఏసీపీ హరీష్, అంబర్‌పేట అగ్నిమాపక శాఖ అధికారి చాణక్య, హార్టికల్చర్ విభాగం డైరెక్టర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై శనివారం గోల్నాకలోని అశోక ఫంక్షన్ హాల్‌లో మండప నిర్వాహకులతో ఉత్సవ సమితి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కో-కన్వీనర్లు పి.గోవర్ధన్‌రెడ్డి, మధుయాదవ్, నర్సింగ్‌రావు, వెంకటేష్, చుక్క జగన్ పాల్గొన్నారు.

బాపూనగర్‌లో కేబుల్ వైర్లు కట్



విద్యుత్ స్తంభానికి ఉన్న కేబుల్‌వైర్లను కట్ చేస్తున్న విద్యుత్ సిబ్బంది

చిక్కడపల్లి: వినాయక చవితి సందర్భంగా వినాయకుని విగ్రహం తేవడానికి అడ్డుగా ఉన్న కేబుల్‌వైర్లు కట్ చేశారు. బాపూనగర్‌లో వినాయక విగ్రహం ఏర్పాటుకు మండపం రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో చిక్కడపల్లి మెయిన్‌రోడ్ నుంచి బాపూనగర్ వీధిలోకి 15 ఫీట్ల వినాయక విగ్రహం రావడానికి స్థానికంగా స్టార్‌టీవీ కేబుల్‌వైర్లు అడ్డుగా ఉండడంతో విద్యుత్‌శాఖ వారు శుక్రవారం వాటిని కట్ చేశారు. దీంతో స్థానికంగా దాదాపు 200 కేబుల్‌టీవీ కనెక్షన్లు మూగబోయాయి. ఈ సందర్భంగా అశోక్‌నగర్ విద్యుత్‌శాఖ సెక్షన్ ఏఈ వేణుగోపాల్ మాట్లాడుతూ వినాయక విగ్రహం రావడానికి అడ్డుగా ఉన్న కేబుల్ వైర్లు తొలగించామని తెలిపారు. కాగా కేబుల్‌టీవీ ఆపరేటర్ స్వామి మాట్లాడుతూ వినాయకవిగ్రహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్టార్‌వైర్లను తిరిగి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిక్కడపల్లి బ్రిడ్జివద్ద 18 ఫీట్ల వినాయక విగ్రహం రోడ్డు దాటడానికి మెట్రో బ్రిడ్జి అడ్డుతగలడంతో నిర్వాహకులు, ట్రాఫిక్‌పోలీసులు కష్టపడి వినాయకుడి విగ్రహాన్ని రోడ్డు దాటించారు. దీంతో ఆగిపోయిన ట్రాఫిక్ ముందుకు కదిలింది.

రూ.13 కోట్లతో అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వెల్లడి

గోల్నాక, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో రూ.13కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వెల్లడించారు. శుక్రవారం గోల్నాక డివిజన్‌లోని తులసీరాంనగర్(లంక) బస్తీలో రూ.12లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తీలలో వారు పర్యటించి, సమస్యలను తెలుసుకున్నారు. ఈ పైపులలైన్ల నిర్మాణంతో బస్తీలోని మూడు వీధులలో డ్రైనేజీ సమస్య తీరుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజనవర్గంలోని ఐదు డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకోసం జీహెచ్‌ఎంసీ ద్వారా రూ.10కోట్లు, జలమండలి ద్వారా రూ.3కోట్లు మంజూరయ్యాయని అన్నారు. నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో మంచినీరు, డ్రైనేజీ, వర్షపునీటి పైపులైన్లు, సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం పనులతో పాటు ఇంకా పలు పనులను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం.శ్రీధర్‌రెడ్డి, ఏఈ రోహిత్, జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్‌ఓ డాక్టర్ హేమలత, ఎస్ఎస్. తిరుపతి, వర్క్ఇన్‌స్పెక్టర్ మనోహర్, అంబిక, వెంకట్, శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు వై.బుచ్చిరెడ్డి, పడకంటి అంజయ్యాచారి, ఆర్.దేవేందర్, జి.ప్రభాకర్ ముదిరాజ్, మహ్మద్ యూసూపోద్దీన్, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, బి.నర్సింగ్‌రావుయాదవ్, మల్లేష్‌గౌడ్, సంతోష్‌కుమార్, ఉమ, సుమతి, చింతపల్లి పరమేశ్వర్, స్థానికులు పాల్గొన్నారు.



తులసీరాంనగర్ బస్తీలో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్, కార్పొరేటర్ లావణ్య

సీసీ రోడ్డుతో దీర్ఘ కాలిక సమస్య పరిష్కారం



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు జైసింహ

రాంనగర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అడిక్‌మెట్ డివిజన్‌లోని రాంనగర్ కూరగాయల మార్కెట్‌లో రూ.11 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డుతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కానున్నదని బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ తెలిపారు. ఈ పనులను శుక్రవారం స్థానికులతో కలిసి ఆయన పరిశీలించి, మాట్లాడారు. గణేశ్ పండగ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్‌ఎంసీ అధికారులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అస్లాం, ముచ్చకుర్తి ప్రభాకర్, శివముదిరాజ్, రాకేష్, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మౌనశ్రీ మల్లిక్‌కు సినారె పురస్కారం బహూకరణ



పురస్కారం బహూకరిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సత్య సంగీత ఇంటర్నేషనల్ వారు జ్ఞానపీఠ పురస్కారగ్రహీత డా.సి.నారాయణరెడ్డి జయంతిని పురస్కరించుకుని సినీ, టీవీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్‌కు సినారె సాహితీ పురస్కార ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో శుక్రవారం జరిగింది. ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి పురస్కారం ప్రదానంచేసి మాట్లాడుతూ తెలుగు సాహితీ సౌరభాలను ప్రపంచానికి చాటిన మహనీయుడు సినారె అన్నారు. మౌనశ్రీ మల్లిక్ ఉత్తమశ్రేణి కవితాసంపుటులు వెలువరించి పలు పురస్కారాలు పొందారన్నారు. టీవీ ధారావాహికలు. సినీగేయాలు రాస్తూ మొత్తంగా వెయ్యి పాటల మైలురాయిని దాటడం గొప్ప విషయమన్నారు. సత్య సంగీత వ్యవస్థాపక అధ్యక్షుడు ఓంకార్‌రాజు, కార్యదర్శి శైలజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, వంశీ రామరాజు, మహేష్‌కుమార్, సాధనాల వెంకటస్వామి, క్రాంతికృష్ణ, కల్పనప్రసాద్ పాల్గొన్నారు.

ఫొటో జర్నలిస్టు నర్సింగ్‌రావుకు పరామర్శ



అనారోగ్యానికి గురైన సీనియర్ ఫొటో జర్నలిస్టు పి.నర్సింగ్‌రావును శుక్రవారం బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ రాంనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఆయనకు ఆర్థిక సహకారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ తరపున అందజేశారు. నర్సింగ్‌రావు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అస్లాం, ముచ్చకుర్తి ప్రభాకర్, రాకేష్, శివముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి

పేదలకు ఆయుష్మాన్ భారత్ ఉపయోగం

చిక్కడపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డు ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బ్రాహ్మణ ఐక్యవేదికరాష్ట్ర అధ్యక్షుడు డా.ఏవీఆర్ మూర్తి అన్నారు. శుక్రవారం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆయుష్మాన్‌కార్డులను ఉచితంగా డౌన్‌లోడ్‌చేసి అందించారు. ఈ సందర్భంగా ఏవీఆర్ మూర్తి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ప్రభుత్వ వైద్యశాలలతోపాటు కార్పొరేట్ వైద్యశాలల్లో కూడా రూ.5 లక్షల వరకు ఉచితంగా ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి నరసింహులు, ఐక్యవేదిక కమిటీ సభ్యులు శ్రీనివాస్, సోమేశ్వరులు, శిరీష, శైలజ, ఆనంద్, సురేష్, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్

బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం సచివాలయ ముట్టడికి ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల నుంచి వెళ్లిన పలువురు నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. బీజేపీ కార్పొరేటర్లను, వివిధ డివిజన్ల నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసు స్టేషన్లలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాసమస్యలను ప్రశ్నిస్తే అరెస్టులా అని ఆగ్రహించారు. - కవాడిగూడ/ముషీరాబాద్/చిక్కడపల్లి/రాంనగర్/, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి)



ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ రమేష్‌రాంను హౌస్ అరెస్ట్ చేసిన గాంధీనగర్ పోలీసులు



ముషీరాబాద్ పీఎస్‌లో బీజేపీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నరేష్‌గౌడ్



సచివాలయం ముట్టడికి బయలుదేరిన బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్.శేష సాయిని అరెస్ట్ చేసిన నల్లకుంట పోలీసులు



సచివాలయం ముట్టడికి తరలివెళ్తున్న రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారిని అడ్డుకున్న పోలీసులు



చలో సచివాలయానికి బయలుదేరిన బీజేపీ రాంనగర్ అధ్యక్షుడు గడ్డం సతీష్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



ఆసిఫ్‌నగర్ పీఎస్‌లో ఆందోళన చేస్తున్న మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, బీజేపీ నేతలు జి.వెంకటేష్, మహేందర్‌బాబు. దిలీప్‌యాదవ్



కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్‌ను హౌస్‌అరెస్ట్ చేసిన పోలీసులు



ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ, బీజేపీ నేతలను అరెస్టు చేసిన పోలీసులు



బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు